




# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 25 మే 2025

పేజీలు 8



## శ్రీశైలం డ్యామ్‌కు ప్లంజ్ పూల్ వలన భవిష్యత్తులో

# ముప్పు తప్పదా..!

- ఏళ్ల తరబడి వేధిస్తున్న ప్లంజ్ పూల్ సమస్య
- డ్యామ్ భద్రతపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ పలు సూచనలు
- తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలంటున్న నిపుణులు
- తాజాగా పూణేకు చెందిన సైంటిస్టుల బృందం పరిశీలన
- ప్లంజ్ పూల్ సమస్య నివారించాలంటే మరో జల విద్యుత్ కేంద్రం కట్టాలన్న శాస్త్రవేత్తలు..!
- జాతి సంపద అయిన శ్రీశైలం డ్యాం నిర్వహణపై కొందరు అధికారుల అత్యుత్సాహం..?
- కవరేజ్ కు లోకల్ మీడియాకు అనుమతి నిరాకరణ
- లోకల్ మీడియాకు సరైన సమాచారం అందించకపోవడంలో ఆంతర్యం ఏమిటో..?

శ్రీశైలం డ్యామ్ భద్రతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీరియస్‌గా తీసుకోకపోతే పెను ప్రమాదమే..? నీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు అని దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఆనకట్టలను ఉద్దేశించి అప్పట్లో అన్నారు.ఆలయంలో ఉన్న దేవుడు అడిగినవారికి వరాలు ఇస్తారు. కానీ అడిగినా అడగకపోయినా అందరికీ వరాలు ఇచ్చే గంగమ్మ కొలువుదీరిన ఆధునిక ఆలయాలు ప్రాజెక్టులు అని పేర్కొన్నారు.రెండు తెలుగు రాష్ట్రాలపై సాగు, తాగునీటి తోపాటు విద్యుత్ కాంతుల వెలుగులు ప్రసాదిస్తున్న శ్రీశైలం డ్యామ్ మాత్రం అద్భుతమైన ఆలయమే.గంగమ్మ విభుడు గరళ కంఠుడు కొలువుదీరిన శ్రీశైలం పుణ్య క్షేత్రంలో పరమశివుడి పాదాల చెంత పాతాళగంగ ప్రవాహానికి అడ్డుకట్ట వేసి ఎవ్వరూ సమర్పించని నైవేద్యాన్ని సమర్పించారు..మన ఇంజనీరింగ్ నిపుణులు.అలాంటి ప్రాజెక్ట్ అయినా శ్రీశైలం ప్రాజెక్ట్ కు ప్లంజ్ పూల్ వలన భవిష్యత్తులో పెను ప్రమాదం తప్పదు అంటూ నేడు హెచ్చరిస్తున్న నిపుణులు... శ్రీశైలం డ్యామ్ భద్రతపై సూర్య ప్రత్యేక కథనం...

2లో



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

## భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ రంజీత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో చేపడుతున్న రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రైల్వే అండర్ బ్రిడ్జి/రైల్వే ఓవర్ బ్రిడ్జి, తదితర ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతిపై కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మూడు రెవెన్యూ డివిజన్‌లలో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పురోగతి గురించి సబ్ కలెక్టర్, ఆర్డీఓలను అడిగి తెలుసుకున్నారు. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి రైల్వే బ్రిడ్జి నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీఓలు, కలెక్టర్ కార్యాలయ అధికారులు, రైల్వే అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ల్యాండ్ అక్విజిషన్, నోఅబ్జెక్షన్ సర్టిఫికేట్లు, లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్‌ల అంశంపై చర్యలు తీసుకుని పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ డివిజన్‌లో మూడు రోడ్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ పురోగతిలో ఉందని కలెక్టర్‌కు వివరించారు. కర్నూలు ఆర్డీ సందీప్ కుమార్ మాట్లాడుతూ కర్నూలు డివిజన్‌లో 12గ్రామాలలో రైల్వే లైన్ డబల్ ట్రాక్, రోడ్డు అండర్ బ్రిడ్జిల నిర్మాణాల

మిగతా 2లో

## ప్రతి నియోజకవర్గంలో

# స్టేడియం ఏర్పాటు చేయడమే లక్ష్యం

- కర్నూలులో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఇందులో భాగంగా కర్నూలు నగరంలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. శనివారం మండలం లోని మునగాలపాడు గ్రామంలో బాల సాయిబాబా స్కూల్ పక్కనున్న ఏసిఏ క్రికెట్ గ్రౌండ్‌ను రాష్ట్ర మంత్రి టీజీ భరత్, విజయవాడ ఎంపి, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్, కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, కలెక్టర్ రంజిత్ బాషాలు పరిశీలించారు.



2లో

## ఫుడ్‌సేఫ్టీ అధికారుల విస్తృత తనిఖీలు

**ఆదోని, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కమిటీ వారు వివిధ శాఖల డిపార్ట్మెంట్ అధికారులు ఆదోనిలో రైతు బజార్, మార్కెట్ యార్డు, ప్రభుత్వ ఆసుపత్రి, వాటర్ ప్లాంట్ , పెట్రోల్ బంక్‌లలో తనిఖీలు చేయడం జరిగింది. వివిధ షాపులలో సంబంధిత సర్టిఫికెట్స్ పరిశీలించి, లేనిపక్షంలో షాపు యజమానులపై కేసు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఫుడ్ క్వాలిటీ ఉన్న పరికరాలను పరిశీలించారు. ఆసుపత్రుల్లో ఉన్న ప్రజలకు మంచి ఆహారం అందించాలని, సౌకర్యాలు అందరికి అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలని డాక్టర్లకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ, అసిస్టెంట్ కమీషనర్, అసిస్టెంట్ డైరెక్టర్, మార్కెట్ అధికారి, డిస్టిక్ సివిల్ సప్లై అధికారి, ఫుడ్ ఇన్స్పెక్టర్, కన్స్యూమర్, వాలంటరీ ఆర్గనైజేషన్ డిపార్టుమెంట్, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్, మున్సిపల్ హెల్త్ అధికారి, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీ, పాల్గొన్నారు.



మార్కెట్ యార్డులో తనిఖీ చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

సూర్య
www.suryaa.com
ఆదివారం | 25 మే 2025

# శ్రీశైలం డ్యామ్‌కు ప్లంజ్ పూల్ వలన భవిష్యత్తులో ముప్పు తప్పదా..

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** చుట్టూ నల్లమల అడవుల నడుమ శ్రీగిరి, విష్ణుగిరి,బ్రహ్మగిరి కొండల మధ్య కృష్ణానదిపై నిర్మించిన అతిపెద్ద ప్రాజెక్టుల్లో శ్రీశైలం ప్రాజెక్ట్ రెండోది.కృష్ణనదిపై నిర్మించిన ఈ ప్రాజెక్టు మన తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ముందు చూపు..తొలి ముఖ్య మంతి నీలం సంజీవరెడ్డి ఆలోచన..అప్పటి ఇం జినీర్ల మేదోశక్తి కలగలిసిన అద్భుత జ్ఞాపకం. .రైతులకు సాగునీరు,తాగునీరు అందించడమే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలకు విద్యుత్ ఉత్పాదక కేంద్రంగా ఉపయోగపడుతూ బహుళార్థ సాధక ప్రాజెక్టుగా విరాజిల్లుతోంది. మల్లన్న పాదాల వద్ద ప్రవహిస్తున్న కృష్ణమ్మపై నిర్మాణానికి తొలి ప్రధాని నెహ్రూ 1963,జూలై 24వ జ్యోతి ప్రజ్వలన చేశారు.చీకటిలో మగ్గుతున్న పల్లెలను వెలుగులతో నింపడం..బీడు భూములను సస్యశ్యామలం చేయడు కోసం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని తలపెట్టారు.కర్నాటకలోని మహాబలేశ్వరం పశ్చిమ కనుమలలోని పుట్టిన కృష్ణనది 1240 కిలోమీటర్లు ప్రవహించి సముద్రంలో కలుస్తుంది. తెలుగు నేలపై,తెలం గాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్ జిల్లాలో మొదట ప్రవేశించి 740 కిలోమీటర్లు ప్రవహిస్తుంది.ఇలాంటి ప్రాజెక్టుకు రక్షణ చర్యలు తక్షణమే చేపట్టకపోతే నేడు భవిష్యత్తులో పెను ప్రమాదం తప్పదు అంటున్న నిపుణులు.

**డ్యామ్ నిర్మాణం ఇలా...** శ్రీశైలం డ్యామ్ నిర్మాణానికి 5 నుంచి 15 బన్నుల బరువుగల శిలలను ఉపయోగించారు.భారీ యంత్రాలతో..జవాలీలుగా పిలుచుకునే కూలీలను నిర్మాణ పనులకు వినియోగించారు. కూలీలను నదిలో దింపి ప్రవాహనికి అడ్డుకట్ట వేసి తద్వారా నిర్మాణ పనులను ప్రారంభించారు.డ్యాం నిర్మాణం చేపట్టాలంటే నీటి మళ్లింపు తప్పనిసరి.నీటిని మళ్లించేందుకు రెండు కాఫర్ డ్యాంలను నిర్మించారు.వీటి ఎత్తు 577 అడుగులకు పైబడి ఉంటుంది.30 వేల క్యూసెక్కుల నీటిని మళ్లించేందుకు కుడి,ఎడమ వైపుల డైవర్షన్ టన్నెల్స్ నిర్మించారు.ఎడమ వైపు నుంచి 20 వేల క్యూసెక్కులు,కుడివైపు నుంచి 10 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు మళ్లించేలా ఇంజనీర్లు చర్యలు తీసుకున్నారు.డ్యామ్ నిర్మాణ ఆలస్యాన్ని నివారించేందుకు 1680 అడుగుల పొడవుగల డ్యాం భాగాన్ని 22 బ్లాకులుగా విభజించారు.ఒక్కో బ్లాక్ 74 అడుగులుగా విడగొట్టారు.బ్లాకుల మధ్య కాఫర్ సీల్ జాయింట్ ఏర్పాటు చేశారు.కేబుల్ వే ద్వారా కాంక్రీట్ పనులు వేగంగా పూర్తి చేశారు.వేలాది మంది కార్మికులు, కర్షకులు,ఉద్యోగులు ఈ నిర్మాణంలో నిరంతరం శ్రమించారు.కొందరు నిర్మాణ పనుల్లో జరిగిన ప్రమాదాల్లో మరణించారు.మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు.21 ఏళ్లపాటు అందరూ ఏకమై శ్రమించి డ్యామ్ నిర్మాణాన్ని పూర్తి చేశారు.1984 ఆగస్టు 3న డ్యాంను జాతికి అంకితం చేశారు.కుడిగట్టులో మొదటి నాలుగు జనరేటర్ లను అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ జాతికి అంకితం చేశారు.సముద్రమట్టా 905 అడుగుల ఎత్తు,512 మీటర్ల పొడవుతో నిర్మించిన ఈ జలాశయం గరిష్టస్థాయి నీటిమట్టం 885 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలుగా రూపకల్పన చేశారు.12 రేడియట్ క్రస్ట్ గేట్లు ఒకొక్కటి 60 అడుగుల వెడల్పు,55 అడుగుల పొడవుతో నిర్మించారు.మరో రెండు స్లూయిస్ గేట్లను డ్యామ్ దిగువున నిర్మించారు.అతి తక్కువ ఖర్చుతో జల విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా కృష్ణాడెల్టా,ఎస్ఆర్ బీసీ,ఎస్ఎల్ బీసీ పరిధిలోని పంట పొలాలలకు నీరు అందించేందుకు ఈ నిర్మాణాన్ని చేపట్టారు.ఈ డ్యామ్ నీటిపై ఆధారపడి వెలుగొండ పూలసుబ్బయ్య ప్రాజెక్టు,ఎలిమినేట్ మాధవరెడ్డి ప్రాజెక్టులు నిర్మించారు.దిగువున 6,500 అడుగుల వద్ద 904 అడుగుల ఎత్తులో 1780 అడుగుల పొడవుతో ఒక ఆర్ సీసీ బ్రిడ్జిని నిర్మాణం చేశారు.ఈబ్రిడ్జి శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారిగా ఉపయోగపడుతోంది. కుడి,ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాలను పరమ శివుడి మూడోకంటి అగ్నిధారతో పోలుస్తారు.రెండు తెలుగు రాష్ట్రాలు ఉపయోగిస్తున్న జల విద్యుత్తులో మూడింట నాలుగు వంతుల విద్యుత్ ఉత్పత్తి ఇక్కడే చేస్తున్నారు.ప్రాజెక్టు నిర్మాణానికి ఎనలేని కృషి చేసిన నాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి పేరును శ్రీశైలం ప్రాజెక్టుకు పెట్టారు.అప్పటి రాష్ట్రపతి వివి.గిరి శ్రీశైలం డ్యాంను సందర్శించి రూపకల్పన చేసిన ఇంజనీర్లను, ప్రధానంగా కృషి చేసిన ఇంజనీర్ డాక్టర్ కేఎల్.రావుని అభినందించారు.ముఖ్యమంత్రులు కాను బ్రహ్మానందారెడ్డి,జలగం వెంగళరావు,డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర రెడ్డిలు తమ తమ హయాంలలో ప్రాజెక్టును సందర్శించి నిర్మాణాకి కృషిచేసిన వారిని అభినందించారు.1999లో 2006,2009లో వచ్చిన భారీ వరదల తాకిడిలోను చెక్కు చెదరని నిర్మాణం శ్రీశైలం డ్యాం.అప్పటి ఇంజనీర్ల నిబద్ధతకు,నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలబడింది.అలాంటి గొప్ప ప్రాజెక్ట్ భద్రత నేడు ప్రశ్నార్ధకంగా మారింది.

**ఏళ్ల తరబడి వేధిస్తున్న ప్లంజ్ పుల్ సమస్య :** 2009లో వచ్చిన వరదల కారణంగా శ్రీశైలం డ్యాం దెబ్బతి నిందని నిపుణులు తేల్చారు.డ్యాం నుంచి నీటిని విడుదల చేసే సమయంలో నీటి ప్రవాహం వల్ల వంద అడుగుల గొయ్యి ఏర్పడింది. దీనివల్ల భవిష్యత్తులో ప్రమాదం తప్పదని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం సూచించింది. ప్రాజెక్టును 1985లో సర్వే చేయగా ప్రాజెక్టు గేట్ల ఎదుట 60 అడుగుల లోతు గొయ్యిని గుర్తించారు.2000 సంవత్సరంలో మరొక నిపుణుల బృందం పరిశీలన చేయగా ఆ గొయ్యి విస్తీర్ణం 75 అడుగులుగా పెరిగిందని నిర్ధారించారు.ఆ తర్వాత ఆ గొయ్యి 90 అడుగులకు చేరుకున్నట్టు సెంట్రల్ వాటర్ కమిషన్ బృందం సర్వేలో తేలింది.2020 సంవత్సరంలో కేంద్ర జలసంఘం నిపుణుల కమిటీ ప్రాజెక్టు భద్రతపై సర్వే నిర్వహించింది.ఆ సర్వేలో 100 అడుగుల లోతు గొయ్యి ఏర్పడటం విశేషం.ఆనాటి నుంచి ఈనాటి వరకు దానిని పూడ్చటానికి తాత్కాలిక మరమ్మత్తుల కింద 60 కాంక్రీట్ సిలిండర్లను ఏర్పాటు చేసినప్పటికీ వాటిలో 20 కాంక్రీట్ సిలిండర్లు దెబ్బతిన్నాయని రాష్ట్ర జలవనుల శాఖ సెంట్రల్ డిజైనింగ్ ఆర్గనైజేషన్ సర్వేలో తేలింది.వీటిని మరమ్మతులు చేపట్టకపోతే ప్రాజెక్టు పెను ప్రమాదం తప్పదని వారు హెచ్చరించారు.అయితే తాజాగా పూణేకు చెందిన శాస్త్రవేత్తల బృందం పలు సూచనలు చేసింది.ప్లంజ్ పూల్ సమస్య పరిష్కారం కావాలంటే మరో జల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించినట్లు సమాచారం.

**వైసీపీ పాలనలో ప్రాజెక్ట్ కు నిధులు నిల్ :** గత వైసీపీ పాలన నిర్లక్ష్యం వలన శ్రీశైలం ప్రాజెక్టుకు నిధులు కూడా మంజూరు చేయలేదని పలు విమర్శలు ఉన్నాయి.అప్పట్లోనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని ఉంటే ఇటువంటి పరిస్థితి వచ్చేదే కాదని టీడీపీ నాయకులు విమర్శించారు.

**కూటమి ప్రభుత్వం ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి :** ఏపీలోని ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఈ ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ఎంత ఖర్చవుతుందో ప్రణాళిక వేసేందుకు వివిధ రూపాలలో కమిటీలను వేసింది.ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి ప్రాజెక్టు భద్రతపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.అందులో భాగంగా పలుమార్లు నిపుణుల కమిటీ బృందాలు వేగంగా సర్వేలు చేయడం ప్రారంభించాయి.అంతే వేగంగా నిధులు మంజూరు చేసివెంటనే చర్యలు తీసుకుని శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టి ఈ రెండు రాష్ట్రాల ప్రజల ఆశయాలను నెరవేర్చాలని పలువురు కోరుతున్నారు.

**లోకల్ మీడియాను కవరేజ్కు అనుమతించకపోవడంలో ఆంతర్యం ఏమిటో..?**
శ్రీశైలం డ్యామ్ భద్రతపై నిపుణుల బృందాలు వచ్చి పరిశీలించేటప్పుడు లోకల్ మీడియాను స్థానిక జలవనుల శాఖ అధికారులు అనుమతించకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వానికి,ప్రజలకు వారధి లాగా ఉండే మీడియాపై ఆంక్షలు విధించడం సరి కాదని పలువురు పాత్రికేయులు పేర్కొన్నారు.డ్యామ్ భద్రతకు సంబంధించి పూర్తిస్థాయిలో అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మీడియాపై కూడా ఉందన్నారు.కొందరు అధికారుల అత్యుత్సాహం వల్ల జాతి సంపద అయిన శ్రీశైలం డ్యాంకు సంబంధించిన వివరాలు గోప్యంగా ఉంచుతున్నారని మీడియా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఎన్నడు లేని విధంగా మీడియాపై ఆంక్షలు విధించడం తగదన్నారు.ఈ విషయంపై అవసరమైతే జల వనరుల శాఖ మంత్రికి,ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తామని జర్నలిస్ట్ యూనియన్ ఏపీయూడబ్ల్యూజే పేర్కొన్నారు.

## విక్రయ దుకాణాలు తనిఖీ



తనిఖీలు చేస్తున్న అధికారులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని వినియోగదారుల రక్షణ మండలి విభాగ బృందాలు శనివారం పలు దుకాణాల్లో అకస్మిక తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని గాంధీ నగర్ లో ఉన్న పాల డైరీ,ఓ మెడికల్ ల్యాబ్ పై అధికారులు దాడులు చేయగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సరైన పత్రాలు లేకుండా అక్కడ నిర్వహిస్తున్నారని అధికారులు గుర్తించారు. వాటిపై కేసులను నమోదు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ వినియోగదారుడు ఏ పరిసరాల్లో అయినా మోసపోకుండా వారి యొక్క హక్కుల గురించి తెలిసేలా అవగాహనా కల్పిస్తూ,వారి యొక్క వినియోగదారులను మోసం చేసే వారిపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో మొదటి సారి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పలు దుకాణాల్లో దాడులు చేశామన్నారు. రానున్న రోజుల్లో ప్రతి నెలకు రెండు సార్లు ఆకస్మిక తనిఖీ చేసి వినియోగదారుని మోసం చేయకుండా చర్యలు చేపడతామని తెలిపారు.

## భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటిపేజి తరువాయి..)

భూసేకరణ పురోగతి గురించి వివరించారు. పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ మాట్లాడుతూ పత్తికొండ డివిజన్‌లో జరుగుతున్న రెండు ప్రాజెక్టులకు సంబంధించి డబల్ ట్రాక్ కొరకు జరుగుతున్న పనికి ల్యాండ్ ఆక్విజిషన్ పూర్తయిందని మరో ప్రాజెక్టుకు సంబంధించి అవార్డు స్టేజ్ వరకు వచ్చిందని వివరించారు. సమావేశంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, ఆర్అండ్‌బి ఎస్‌సి మహేశ్వర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్‌బాబు, ఆదోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు దుర్గారావు, ఆదోని మున్సిపల్ కమీషనర్ కృష్ణ పాల్గొన్నారు.

## ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయడమే లక్ష్యం

(మొదటిపేజి తరువాయి..)

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రౌండ్ పనుల పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంచి సౌకర్యాలు, డిజైన్‌లతో స్టేడియం అభివృద్ధి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఏసిఏ ప్రతినిధులకు సూచించారు. విజయవాడ ఎంపి, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గ్రౌండ్ ప్రణాళికను జూన్ 7వ తేదీ నాటికి రూపొందించాలన్నారు. అనంతరం అభివృద్ధి పనులు ప్రారంభించి త్వరితగతిన గ్రౌండ్ నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ గ్రౌండ్‌ను రోవర్‌తో సర్వే చేయించి నివేదికను నేటిలోపు ఇవ్వాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం మంత్రి, కలెక్టర్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలించారు. ట్యాంకు ఎదురుగా ఉన్న భూమి ఆక్రమణకు గురికాకుండ చూసుకోవాలని మంత్రి కమీషనర్‌ను ఆదేశించారు. ఆ భూమిని ఎకో పార్క్‌లా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండుమూడి శ్రీనివాస్, కమీషనర్ రవీంద్రబాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్, కర్నూలు మండల తహశీల్దార్ రమేష్ బాబు, కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చౌక డిపో దుకాణాల్లో ఈపాస్ మిషన్ సక్రమంగా నిర్వహించాలి



**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** చౌక డిపో దుకాణాల్లో ఈపాస్ యంత్రాలను సక్రమంగా నిర్వహించాలని చౌక డిపో దుకాణాల డీలర్లను జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య ఆదేశించారు. శనివారం కర్నూలు రూరల్ మండలంలోని జి సింగవరం గ్రామంలో 14వ చౌక డిపో దుకాణాన్ని జెసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కార్డుదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే షాపులో ఉన్న బియ్యం, చక్కెర, ఇతర రేషన్‌ల స్టాక్‌ను పరిశీలించారు. అనంతరం ముగ్గురు కార్డుదారులతో మాట్లాడుతూ రేషన్ సక్రమంగా అందుతుందా..బియ్యం నాణ్యతతో ఉన్నాయా..డీలర్లు అదనంగా ఏమైనా డబ్బులు వసూలు చేస్తున్నారా..డీలర్ షాపును నిర్ణీత నిర్దేశిత సమయానికి తెరుస్తున్నారా..?అని జెసి ఆరా తీశారు. కార్డుదారులు మాట్లాడుతూ బియ్యం నాణ్యతతో ఉన్నాయని,రేషన్ షాపు నిర్ణీత వేళల్లో తెరుస్తున్నారని జెసికి తెలియజేశారు. జూన్ 1వ తేదీ నుండి రేషన్ షాపుల వద్దనే రేషన్ తీసుకోవాలని, రేషన్ షాపులు ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు మధ్యాహ్నం 4గంటల నుండి 8గంటల వరకు తప్పనిసరిగా తెరవాలని రేషన్ షాపు డీలర్లను ఆదేశించారు. షాపు డీలర్లు షాపు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, విఆర్ఓ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**కాంట్రాక్టు ఉద్యోగ ప్రకటన**

నంద్యాల జిల్లా JSW 220/KV SUBSTATION/132KV CBD Gang Nandikotkur, AP Transco నందు పొరుగుసేవ పద్ధతితో పని చేయుటకు ఆవుట్ సోర్సింగ్ సిబ్బంది కావలెను.

High Skilled qualification 10th Class and ITI Electricals (Skilled) పైన తెలిపిన కేవలం అవుట్ సోర్సింగ్ పద్ధతిలోనే నియమించబడను. ఇది కేవలం తాత్కాలికం మాత్రమే. వాటిని భర్తీ చేయటకు గాని, మార్పు చేయుట గాని, పూర్తిగా రద్దు చేయుటకు గాని కాంట్రాక్టర్‌కే ఉండును. అభ్యర్థులు వారి బయోడేటా, ధృవీకరించిన విద్యార్హత పత్రములతో మీ సేవ ద్వారా జారీ చేయబడిన ఇతర ధృవపత్రమువలన జతచేసి కవర్‌పైన ఉద్యోగం పేరు వ్రాసి సీల్డు కవరు ద్వారా క్రింద తెలిపిన అడ్రసుకు పంపవలెను. స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

8-6-2025 తేదిలోపున ఈ క్రింది అడ్రసుకు దరఖాస్తులు అందజేయగలరు.

**M/s. Katakam Infra Projects Pvt Ltd.,**
**ఎస్.లక్ష్మి రెడ్డి,**
**87/508-4, శ్రీనగర్ కాలనీ, కర్నూలు-518002**

# నిషేధ చట్టాన్ని అమలు చేయాలి





అధికారులకు వినతిపత్రాలు అందచేస్తున్న విహెచ్‌పి నాయకులు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా నగరంలో జరగబోయే గో అక్రమ రవాణా/హత్యలపై ఉన్న నిషేద చట్టాన్ని అమలు చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటి, కార్యదర్శి ఈపూరి నాగరాజు, ఉపాధ్యక్షులు గోవిందరాజులు అన్నారు. శనివారం విహెచ్‌పి ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ కార్యాలయం, డిఎస్పీ కార్యాలయం, జిల్లా రవాణా శాఖ అధికారి శాంత కుమారి, జిల్లా పశు వైద్యాధికారి వసంత కుమార్, జిల్లా ఆహార, భద్రత అధికారి రాజగోపాల్, 1,2,3,4వ పట్టణ సిఐలు, తాలుక, రూరల్ సిఐలకు వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చైతన్య విశ్వహిందూ పరిషత్ బృందం గోవధ చట్టాలను కఠినంగా అమలు పరచాలని ఉన్నతాధికారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్త పరుశురాముడు, జిల్లా సహాయ కార్యదర్శి గూడూరు గిరిబాబు, విబాగ్ విశేష సంపర్క ప్రముఖ నీలి నరసింహ, తిమ్మారెడ్డి, సాయినాథ్, కరణం సుధాకర్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలను పీడిస్తున్న ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే గంగుల



**చాగలమర్రి: మేజర్ న్యూస్ :** బడుగు బలహీన పేద ప్రజలను పేద ప్రజలను అభివృద్ధి చేస్తానని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అభివృద్ధి చేయకపోగా పట్టిపీడిస్తుందని ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బీజేంద్రారెడ్డి అన్నారు. శనివారం ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో వైఎస్ఆర్సిపి మండల నాయకుడు, ప్రచార కార్యదర్శి మిఠాయి గిరి రఫీ కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను మరింత అభివృద్ధి చేస్తామని, సూపర్ సిక్స్ పథకాలు, అమలు పరుస్తామని అధికారంలోకి వచ్చి అభివృద్ధి చేయకపోగా జలగల పట్టిపీడిస్తున్నారని మాజీ శాసనసభ్యుడు గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న ఇచ్చిన హామీలన్నీ 15% కూడా నెరవేర్చకుండా ప్రజలను పీడిస్తున్నారన్నారు. నీతి నిబద్ధతతొ అభివృద్ధి చేయడం వైయస్సార్ ప్రభుత్వానికి చెల్లును అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చి అభివృద్ధి పథం వైపు నడిపించిన ఘనత మాకే దక్కిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన వారికి 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తామని, ఏడాదికిలో 5000 మంది యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని అబద్ధపు మాటలు,చెప్పి నెరవేర్చిన హామీలతో గద్దెనెక్కి అహోబిలం, ఆళ్లగడ్డ లో గేట్లు వసూలు చేయనని చెప్పి అధికారాన్ని చేజిక్కించుకొని తక్కువ వసూలు చేసి, గేట్లు వసూలు చేసుకుని జేబులు నింపుకోవడం కాదా అని ప్రశ్నించారు. చికెన్ ధరలు ఎక్కడ లేని విధంగా ఆళ్లగడ్డ లోని ఎందుకు నాయన ప్రశ్నించారు. సామాజిక మాధ్యమాల్లో వారు మాట్లాడే మాటలు చికెన్ వ్యాపారుల పై ధరలు నియంత్రించడం నిజం కాదా అని ప్రశ్నించారు నీతి న్యాయంగా పరిపాలించే అధికారులు ఏకపక్షంగా ఉంటూ ముడుపులు చెల్లిస్తూ వంత పాడడం తగదన్నారు. ఎప్పుడు ఈ ప్రభుత్వం ఉండదని న్యాయబద్ధంగా పరిపాలన చేయాలన్నారు. ఏకపక్షంగా వ్యవహరిస్తే అధికారులు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ప్రజలు గమనిస్తున్నారని అవకాశం వచ్చినప్పుడు తిరగబడతారని అన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, మండల అధ్యక్షులు వీరభద్రుడు, ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గణేష్ రెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర నాయకులు చుండూరు వెంకటరమణ, తబ్బిబ్బు పవన్ కుమార్ గౌడ్, ఆ పార్టీ నాయకులు వ్యాపారవేత్త ముల్లా షబ్బీర్ అహ్మద్ ( చక్రం) గోవిందయ్య శ్రీనివాసులు ఇబ్రహీం, ఖాదర్ భాషా నంద్యాల జిల్లా మైనార్టీ సెల్ షబ్బీర్, అన్నా రఫీ, ఇజాదుద్దీన్, బురానుద్దీన్ హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మేరిమాత ఉత్సవ వేడుకలు




**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ప్రతిఏటా నిర్వహించే మేరిమాత ఉత్సవ వేడుకలను శనివారం మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో ఆర్ సి ఎం చర్చ్ క్రైస్తవులు కన్నుల పండుగగా ఘనంగా జరుపుకున్నారు. ముందుగా స్థానిక ఆర్ సిఎం చర్చ్ ఫాదర్.విచారణ గురువులు రెవరెండ్ సంజీవకుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం స్థానిక చర్చ్ అవరణంలో వెలసిన శ్రీ శ్రీ మేరీమాత ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి వేంళాతాళలతోను డప్పులు డ్రమ్స్ లతోను ఆర్సీఎం చర్చ్ నుంచి గ్రామంలో పురవీదుల గుండా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వరకు ఊరేగింపు నిర్వహించి అనంతరం మళ్లీ యంధాస్థానంలో ఉంచతారు ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కర్నూలు పట్టణం ఆర్సీఎం చర్చ్ పీఠాధిపతులు అయిన గోరంట్ల జ్వానేస్ స్వామిహజరై ప్రత్యేకపూజలు చేశారు.ఈ పూజ కార్యక్రమాల్లో వివిధ ఆర్సీయంచర్చిలకు సంబంధించిన మతగురువులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం రాత్రి భక్తులకు అన్నదానం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈకార్యక్రమంలో సంఘ పెద్దలు. క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగా సర్వే వేగవంతం చేయాలి

### – అదనపు కమీషనర్ ఆర్‌జీవి కృష్ణ



**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన యోగాంధ్రలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు నిర్వహిస్తున్న సర్వేను వేగవంతం చేయాలని నగరపాలక అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ అన్నారు. శనివారం ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అడ్మిన్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జూన్ 21న యోగా దిటనోత్సవం సందర్బంగా విశాఖపట్నంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగా డేను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా నెలరోజుల పాటు యోగా మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్న వారి వివరాలను త్వరితగతిన సర్వే చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని, మూడురోజుల్లోపు సర్వే పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఆస్తి పన్ను మదింపు సర్వే సైతం వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

### – కమీషనర్ రవీంద్రబాబు



**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నేటి యాంత్రిక యుగంలో యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు పేర్కొన్నారు. యోగా మాసోత్సవంలో భాగంగా శనివారం ఖానా-ఖజానా వద్ద స్ట్రీట్ యోగా కార్యక్రమాన్ని కమీషనర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా కమీషనర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని అందరు ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. భారత్‌లో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ యోగా పట్ల నేడు ప్రపంచం ఆసక్తి చూపుతుందన్నారు. యోగా ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటారని, కావున నగర ప్రజలందరు యోగాను రోజువారి దినచర్యలో అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఖానా-ఖజానా వద్ద నగరపాలక ఆద్వర్యలలో వచ్చే నెల 21వరకు ప్రతిరోజు ఉదయం 6గంటల నుండి 7గంటల వరకు యోగా ఆసనాలపై శిక్షణ నిర్వహించడం జరుగుతుందని నగర ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ సూచించారు. కార్యక్రమంలో యోగా సంఘం కార్యదర్శి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బీరప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** లల్లా కురువ సంఘం ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని పెద్దపాడు రోడ్డులోని ఏపి ఆదర్శ పాఠశాల పక్కన నిర్మాణంలో ఉన్న శ్రీ బీరప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి కర్నూలు నగరంలోని కె వెంకటరమణ రూ.25వేలు, కె శ్రీనివాసులు రూ.25వేలు నగదును శనివారం విరాళంగా అందచేశారు. జిల్లా కురువ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.కె రంగస్వామి, కోశాధికారి కె.సి నాగన్నల సమక్షంలో నగదును అందచేశారు. ఈ సందర్బంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రంగస్వామి మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం, కమ్యూనిటీ హాల్ మరియు విద్యార్థుల హాస్టల్ నిర్మాణానికి దాతలు ముందుకొచ్చి విరాళాలను ఇవ్వాలని పిలుపునిచ్చారు.



విరాళం అందచేస్తున్న దాతలు

సూర్య
www.suryaa.com
ఆదివారం | 25 మే 2025

# బివి కుటుంబం శంకుస్థాపనలకే పరిమితం

- అభివృద్ధిపై అవగాహనలేదు.. ప్రచారాలకే పరిమితం
- ఏది అభివృద్ధి జరిగినా దానికి వైఎస్ఆర్ కుటుంబం ముద్రనే
- 100 పడకల వైద్యశాల నిర్మాణం ఘనత వైకాపాదే
- మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట ఆశయసాధకుడు.. వైకాపా ఇంచార్జ్ బుట్టారేణుక



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు ప్రాంతంలో ఎన్నికల ముందు హడావిడి చేసే నాయకులు ఎవరైనా ఉన్నారంటే అది ఒక బివి కుటుంబం అనే చెప్పుకోవాలని, గతంలో మాజీ మంత్రి బివి మోహన్‌రెడ్డికాగా 2019 వరకు తనయుడు బివి జయనాగేశ్వరరెడ్డి కేవలం శిలాఫలకాలు వెయ్యడానికి ముందున్నారంటూ మాజీ ఎంపి , ఎమ్మిగనూరు వైకాపా ఇంచార్జ్ బుట్టా రేణుక తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. శనివారం ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలను ఆమె సందర్శించారు. 12.60 కోట్లతో 100 పడలక వైద్యశాల ఇటీవల ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి చేతులమీదుగా ఆరంభం అయింది.. ఈ నేపద్యంలో ఆమె వైద్యశాలను సందర్శించిన అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ ఇదే 100 పడకల వైద్యశాలకు మాజీ మంత్రి మోహన్‌రెడ్డి ఒకమారు2003 ఏడాదిలో శంకు స్థాపనచేశారని గుర్తు చేస్తూనే 2019 ఏడాదిలో మరోమారు తనయుడు బివి జయనాగేశ్వరరెడ్డి మరో శిలాఫలకం వేసి ఎన్నికల హడావిడి చేశారని విమర్శించారు. వారికి రాజకీయాలను లబ్ధిచేసుకోవడం తప్ప అభివృద్ధిపై అవగాహనలేదన్నారు. ప్రచారాలకు పరిమితం చేసుకోవడం ఎన్నికల అనంతరం విస్మరించడం వారు పరపాటిగా మార్చుకున్నారని ధ్వజమెత్తారు. ప్రజారోగ్యం దృష్టిలో పెట్టుకున్న దివంగత ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ ప్రదాత వైఎస్ఆర్ చూపిన బాటలో పయనించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హాయాంలో తెదేపా శిలాఫలకాలతో వదిలేసిన 100 పడకల వైద్యశాలకు జీవం పోసింది వైకాపా పాలనదే ఆ ఘనత అన్నారు. 2020 మార్చి నెలలో మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో నిధులు సాధించి అభివృద్ధి అనే ఆశయసాధనలో 100 పడకల వైద్యశాలకు జీవం తీసుకొచ్చారు తప్ప ఇందులో బివి కుటుంబం ఘనత ఏమి లేదన్నారు. గత వైకాపా అధికారంలోనే 95 శాతం పనులు పూర్తి అయిపోతేఈ ఏడాదిగా కనీసం వైద్యశాలలో మౌలిక వసతులు కల్పన చేపట్టకుండానే వైద్యశాలను ఆరంబించడం దారుణంగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ఉంది అంటే అది వైఎస్ కుటుంబానికే అన్నది వాస్తవం అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాస్టర్ ట్రైనర్స్‌కి రెండ్రోజులు ఓరియంటేషన్ ట్రైనింగ్

## – జెసి బి నవ్య

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** మండల స్థాయిలో యోగా ట్రైనర్స్‌కి ట్రైనింగ్ ఇచ్చేందుకు 256మంది మాస్టర్ ట్రైనర్స్‌కి ఓరియంటేషన్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య తెలిపారు. శనివారం స్థానిక ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర-2025 యోగా సాధన మరియు అవగాహన మాసోత్సవం సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్‌కి ఓరియంటేషన్ ట్రైనింగ్ కార్యక్రమంలో జెసి బి నవ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలోని మండల స్థాయిలో ట్రైనర్స్‌కు ట్రైనింగ్ ఇచ్చేందుకు ఇండోర్ స్టేడియం, ఔట్‌డోర్ స్టేడియం నందు 256మంది మాస్టర్ ట్రైనర్స్‌కి రెండ్రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రజలందరు యోగా నేర్చుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని జెసి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ



శామ్యూల్ పాల్, సెట్కూరు సిఈఓ డాక్టర్ వేణుగోపాల్, డిఎస్‌డిఓ భూపతిరావు, డిఏఓ శ్రీనివాసులు, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, యోగాచార్యులు ప్రసాద్, విజయ్ కుమార్, మునిస్వామి, మెడికల్ ఆఫీసర్స్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల ద్వారానే సరుకులు పంపిణీ



డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఇంచార్జి తహసీల్దార్ వీరేంద్ర గౌడ్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :**రాష్ట్ర ప్రభుత్వం జూన్ ఒకటో తేదీ నుండి రేషన్ దుకాణాల ద్వారానే ప్రజలకు సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని ఇంచార్జి తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో పట్టణ, గ్రామీణ రేషన్ డీలర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిటీ మాట్లాడుతూ గతంలో మాదిరిగానే రేషన్ దుకాణాలకు వెళ్లి ప్రజలు సరుకులు తెచ్చుకొనెల ఉత్తర్వులు వచ్చాయన్నారు. ఇకనుంచి ఎండియూ వాహనాలను ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందన్నారు. డీలర్లు అందరూ ఉదయం 8 గంటల 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 9 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచి ఉంచాలన్నారు. డీలర్లు కూడా సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలన్నారు. అలాగే వృద్ధులు, దివ్యాంగులకు ఇంటికే రేషన్ సరుకులను డీలర్లు అందించాలన్నారు. ఈ సమావేశంలో డీలర్లు సోమల గూడూరు మహబూబ్ బాషా, సాజీదుల్లా, ఖాజా, రకీబ్, రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీలో డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** వచ్చే జూన్ నెలలో మొదటవ తేదీ నుంచి ప్రారంభం కానున్న రేషన్ పంపిణీలో కార్డుదారులకు సరుకులు సక్రమంగా పంపిణీ చేయకుండా డీలర్లు అక్రమాలకు పాల్పడితే అటువంటి డీలర్ పై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా సస్పెండ్ చేస్తామని పెద్దకడుబూరు మండల తాహశీల్దారు గీతాప్రియదర్శిని అన్నారు. శనివారం పెద్ద కడుబూరు స్థానిక తాహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన డీలర్లు సమావేశం జరిగింది సమావేశానికి సివిల్ సప్లయ్ అధికారి మహేష్. ఎంఆర్ఐ జెర్మియా హాజరయ్యారు. ఈసందర్భంగా అమె పలువురు డీలర్లు ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల మేరకు నిత్యావసర సరుకుల కార్డుదారులకు పంపిణీ చేయాలని అలాగే కొందరు డీలర్లు డబ్బాలతో తూకం వేయడం అంత మంచిది కాదని ప్రతిరోజు ఉదయం 8గంటల నుండి మద్యాహ్నం 12గంటలకు అలాగే సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8గంటల వరకు షాపులు తెరవాలని డీలర్లకు అమె సూచించారు. అలాగే డీలర్లు అక్రమాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా ససస్పెండ్ చేస్తామని ఆమె గట్టిగా హెచ్చరించారు ఈ సమావేశంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు.వివిధగ్రామాలు డీలర్లు పాల్గొన్నారు.



# మహానాడు 2025ను జయప్రదం చేయండి

## – ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్




మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజశేఖర్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కడపలో ఈ నెల 25 నుంచి 29 వరకు జరిగే టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నంద్యాల నియోజకవర్గ మహానాడు అబ్జర్వర్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండి ఫిరోజ్‌తో భేటి అయి పలు అంశాలు చర్చించారు. రాజశేఖర్, ఫిరోజ్‌లు మాట్లాడుతూ మహానాడును జయప్రదం చేయాలని వార్డు ఇన్‌చార్జ్‌లు, టీడీపీ నాయకులకు తెలిపారు. టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘర్షణ కేసులో వ్యక్తిపై కేసు నమోదు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది దేవస్థానం పరిధిలో టోల్‌గేట్ వద్ద జరిగిన ఘర్షణలో నంద్యాలకు చెందిన కుమ్మరి ప్రసాద్‌పై కేసు నమోదు చేసినట్లు మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ టోల్‌గేట్ వద్ద నంద్యాల శాంతిరామ్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న కుమ్మరి ప్రసాద్ మహానంది క్షేత్రానికి వస్తూ టోల్‌గేట్ వద్ద రుసుము చెల్లించమని అడిగిన శ్రీను అనే వ్యక్తిపై దురుసుగా ప్రవర్థించారని శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

# ఆదోని పట్టణ ప్రజాసమస్యలపై మున్సిపల్ చైర్మన్‌కు సీపీఎం వినతి



**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని పట్టణంలోప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, కమిటీ సభ్యులు వెంకటేశులు పేర్కొన్నారు. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో ఆదోని మున్సిపల్ ఛైర్‌పర్సన్ లోకేశ్వరికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, నిత్యా కళ్యాణం, పచ్చతోరణం మాదిరిగా ఉండే రెండవ ముంబాయిగా ప్రసిద్ధ గాంచిన పట్టణంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా విలయతాండవం చేస్తున్నాయన్నారు.

# నియోజకవర్గంలో బూత్ కమిటీలను బలోపేతం చేయండి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** పత్తికొండ నియోజకవర్గంలో అన్ని బూత్ కమిటీలను బలోపేతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఎస్ నాగరాజు యాదవ్ అన్నారు. శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి కో-కన్వీనర్ గోవర్ధన్ నాయుడు, మండల అధ్యక్షుడు కరణం నరేష్ అధ్యక్షతన వహంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని బూత్ కమిటీలను బలోపేతం చేయాలని శక్తి కేంద్ర ఇంచార్జీలను నియమించి పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయిలోకి తీసుకెళ్లాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, పిఎం కిసాన్, జలజీవన్ యోజన, ఆవాజ్ యోజన వంటి పథకాలు లబ్ది ప్రతి ఒక్కరికి అందేలా పని చేయాలన్నారు. ఈ సమావేశానికి బిజెపి అసెంబ్లీ కో-కన్వీనర్ గోవర్ధన్ నాయుడు, మండల అధ్యక్షుడు కరణం నరేష్‌లు అధ్యక్షత వహించారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ దండి మల్లికార్జున, బిజెపి సీనియర్ నాయకుడు పూన మల్లికార్జున, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, కిసాన్ మోర్చా పత్తికొండ అసెంబ్లీ ఇంచార్జ్ సిసి రంగన్న, పత్తికొండ మండల ప్రధాన కార్యదర్శి మాలేకార్ వీరేష్, ఉమామహేశ్వరి, హస్త కళాకారులు రామ్మోహన్, చంద్ర, గోరంట్ల, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రాంపల్లి సురేంద్ర, నరసింహులు, శ్రీనివాసులు, బండారి వీరేష్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

# ఇంటి వద్దకే రేషన్.. ఇక దూరమేనా.!

- రేషన్ బండ్లు తొలగింపుతో ప్రజలకు భారంతప్పదా.
- ఇంటి వద్దకు వచ్చే రేషన్ ఇక నుండి రేషన్ దుకాణంలోనే పంపిణీ.
- ఉపాధి కోల్పోతున్న యండియు ఆపరేటర్లు.
- కరోనా,వరదల సమయంలో ప్రజలకు రేషన్ వాహనాలు, ఆపరేటర్లు అందించిన సేవలు అమోఘం.
- ప్రజలు మెచ్చిన ఇంటి వద్దకే రేషన్... ఇక దూరమే...
- ప్రభుత్వం పునరాలోచన చేయాలనీ ప్రజలవిజ్ఞప్తి.



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఇంటివద్దకే రేషన్ అందిస్తున్న రేషన్ పంపిణీ చేసే వాహనాలను రద్దు చేస్తూ నేటి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది.ప్రజలకు అత్యంత చేరువైన ఇంటివద్దకే రేషన్ బియ్యం ఇంకనుండి డీలర్ దుకాణాల వద్దకే వెళ్లి తెచ్చుకోవాలని ఆవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పౌర సరఫరాకు గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 9260 మినీ వాహనాలను కొనుగోలు చేసి ప్రజలకు ఇంటివద్దకే రేషన్ అందించింది. పౌర సరఫరాలో గత ప్రభుత్వ లోపాలు సవరించాల్సిన అవసరం నేటి ప్రభుత్వం పై వున్నప్పటికి ఆవిదంగా చర్యలు తీసుకోకపోగా అవకతకాల పేరుతో రేషన్ వాహనాలను పూర్తిగా తోలగించింది. ఇది నిజానికి ప్రజలకు ఒక్కింత భారమే, ఈ పథకం ప్రజలకు ఎంతగానో చేరువైంది దీనివల్ల ప్రజలకు సమయం,ప్రయాస, భారం తగ్గించేది. ప్రతి ఇంటి వద్దకు రాకున్నా వీధి చివరకన్నా వచ్చి సరఫరా చేసేది. ఇటువంటి ప్రజలు మెచ్చిన ఈపథకాని తొలగించడం వల్ల ప్రజలకు ఇకనుండి ఎక్కడో దూరాన వున్న డీలర్ దుకాణంకు వెళ్లి లైన్ లో నిలబడి తేచుకోవాల్సిన అవసరం వస్తుంది.ఈ పథకం ప్రజలకు చాలా చక్కగా సేవలందించిందని దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రజలు భారం తాగించి యధావిధిగా ఈ పథకాన్ని కొనసాగించాలని ప్రజలు తమ అభిప్రాయాలూ వ్యక్తం చేస్తున్నారు.

## యు.సోమన్న కంబదహాల్ నివాసి



**ఇంటివద్దకే వచ్చి పంపిణీ చేసేవారు:** ప్రతి నెల ఒకటో తారీఖునుండి ఐదో తారీఖు వరకు ఉదయం ఐదు గంటలకు హారన్ కొడుతూ ఇంటి వద్దకే వచ్చి రేషన్ సరఫరా చేసేవారని ఇది మాకు చాలా సమయాన్ని బారాన్ని తగ్గించ్చిందని దీని వల్ల వృద్దులకు స్త్రీ లకు చాలా ఉపయోగకరంగా వుండేదని దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలనీ కోరారు.

## యు.రవి కంబదహాల్ గ్రామం

**యండియు కమిటీ మండల అధ్యక్షుడు.**



**రేషన్ వాహనాలను తొలగిపుతో ఉపాధి కోల్పోతాం :** రాష్ట్ర వ్యాప్తంగా 9260 ఈ పథంలో కొనసాగుతున్నామని ఇప్పుడు మమ్ములను తొలగించడం వల్ల ఉపాధి కోల్పోయి రోడ్డున పడాల్సి వస్తుందని తొలగింపుపై ప్రభుత్వం పునరాలోచన చేసి మాకుటుంబాలను ఆడుకోవాలని కోరాడు.కరోనా,వరదల సమయంలో ప్రభుత్వాలకు అండగా ఉండి ప్రజలకు సేవాలందించామని తెలిపారు.

# విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు.. ఎమ్మెల్యే గిత్త

- అల్లూరు గ్రామ సచివాలయం ఆకస్మిక తనిఖీ
- రికార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని సచివాలయాల్లో పనిచేసే వివిధ శాఖల అధికారులు విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే అకస్మికంగా తనిఖీ చేశారు . అర్జీదారులు వివిధ సమస్యలపై దరఖాస్తులు చేసుకొని వచ్చే ఫిర్యాదుదారులకు సచివాలయం సిబ్బంది సహకరించి సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు ముందుకు వేయాలి అన్నారు . గ్రామ సచివాలయ సిబ్బంది ఖచ్చితంగా సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేతికందుతున్న కరెంటు తీగలు..?



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలం రంగాపురం గ్రామంలో లక్ష్మారిఅనే రైతు పొలంలో గత మూడు నెలలు క్రితం నుండి కరెంటు తీగలు కిందకు వేలాడుతున్నాయని ఆ తీగలు మనుషులు లకు చేతికి అందిన ఎత్తులో ఉన్నందున వాటిని సరిచేయమని పలుమార్లు మాగ్రామ కరెంట్ లైన్ మ్యాన్ నాయక్ ను కోరడం జరిగిందని ఆయిన ఆయన ఏమాత్రం పట్టించుకోవడం లేదని రైతు లక్ష్మారి ఆవేదన వ్యక్తం చేశారు. వర్షకాలంలో పొలంలో వ్యవసాయం చేసుకోవలన్న విత్తనం విత్తుకోవాలన్న కరెంటు తీగలు వల్ల తనకు చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. పొలంలో వేలాడుతున్న కరెంట్ వైర్లువిషయం పై లైన్ మ్యాన్. మండల విద్యుత్ ఏఈ సుబ్బారెడ్డి దృష్టికి తెచ్చానని చెప్పారు. అయిన లైన్ మ్యాన్ అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారే తప్పా కరెంట్ వైర్లను సరిచేయడం లేదని అయన చెప్పారు. ఇప్పటికైనా మండల విద్యుత్ ఎఇ సుబ్బారెడ్డి జోక్యం చేసుకొని తమ పొలంలో ప్రమాద కరంగా మారిన విద్యుత్ వైర్లును మనుషులు చేతికి అంకందకుండా చూడాలని ఆ రైతు విద్యుత్ అధికారులను కోరారు.

# పెద్దకడుబూరు మండలానికి 41.167 పాఠ్యపుస్తకాలు మంజూరు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకుగాను 41.167.పాఠ్యపుస్తకాలు మంజూరైనట్లు మండల విద్యాధికారులు తెలిపారు.అలాగే మొదట విడత కింద 27.820 వేలు.రెండవ విడత కింద 13.347.పాఠ్యపుస్తకాలు మంజూరైన తెలిపారు. ఈ పాఠ్యపుస్తకాలను స్కూల్ తెరిచిన వెంటనే అన్ని స్కూల్ కు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ పుస్తకాలను మోడల్ స్కూల్ నందు భద్రపరిచినట్లు సమాచారం.



# కడపలో జరిగే మహానాడును విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గౌరు దంపతులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 27, 28, 29వ తేదీల్లో కడప గడపలో జరగనున్న మహానాడు కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు, నందికోట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం మాదవినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్లూరు అర్బన్‌లోని 16 వార్డు ఇంచార్జ్‌లు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, కల్లూరు, ఓర్వకల్లు, గడివేముల మండలాల అధ్యక్షులతో గౌరు దంపతులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కడపలో జరిగే మహానాడుకు పాణ్యం నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు గౌరు జనార్ధన్‌రెడ్డి, మహానాడు నియోజకవర్గ అబ్జర్వర్ అదేన్న, అర్బన్ వార్డు ఇంచార్జ్‌లు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, ఆయా మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు గిరిజనులకు అందాలి



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గిరిజన ప్రాంతాలలో గిరిజనుల అభ్యున్నతికి, మౌళిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధర్తి ఆభజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్-2025 పథకాన్ని పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఒక ప్రకటనలో ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో నిర్వహించబడే ఈకార్యక్రమంపై గిరిజనులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు భ్రుత్వ ఆదేశాల మేరకు జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృత ప్రచార అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ పథకం ద్వారా గిరిజన ప్రాంత సముదాయాల్లో సురక్షిత గృహ నిర్మాణం, శుభ్రమైన తాగునీరు, మెరుగైన పారిశుధ్యం, ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య, పోషకాహారానికి మెరుగైన ప్రాధాన్యత, విద్యుత్ సరఫరా, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగ ప్రచారం, రహదారి, టెలికాం కనెక్టివిటీ వంటి రంగాలపై విస్తృత ప్రచారం కల్పిస్తూ అంశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధృవీకరణ పత్రాలు, పీఎం కిసాన్, జన్‌ధన్ అకౌంట్లను తప్పనిసరిగా ఇప్పించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఎంపీడీఓలను, ఎమ్మార్వో తదితరులను కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకుని సంక్షేమ పథకాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వికసిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా గిరిజన ప్రాంతాల్లో సామాజిక ఆర్థిక అభివృద్ధికి చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# రామాలయంలో మండల పూజలు

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** రుద్ర వరం గ్రామ ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శనివారం మండల పూజలను ఘనంగా నిర్వహించారు. వేద పండితులు కైప ఆనంద్‌శర్మ, పవన్ కుమార్ శర్మ, క్రిష్టిపాటి సురేష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో శ్రీరా ములవారికి పంచామృతాలతో అభిషేకం, మన్యుసూక్త పారాయణము, హెూమం పూర్ణా హుతి కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా బాల్ బ్యాడ్మింటన్ క్రీడాపోటీలు" ప్రారంభం



**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడులో బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు శనివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, టెలికాం అడ్వైజర్ కమిటీ సభ్యుడు, కురువ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన కురువ రమేష్ ను నిర్వాహకులు ఘనంగా ఆహ్వానించారు. అనంతరం కురువ రమేష్ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "క్రీడలు శారీరక, మానసిక ఆనందాన్ని కలిగించడమే కాకుండా, యువతలో పట్టుదల, సహనాన్ని పెంపొందిస్తాయని అన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీలను అంతరాయాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, ఆటగాళ్లంతా సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అలాగే, "గెలుపు ఓటములను పక్కనపెట్టి, క్రీడా మాన్యులా ఆడటం ద్వారా నిజమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి" అంటూ అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పాన్సర్స్, అశోక్ కుమార్ రాంబాబు, భవ్య ,వడ్డేమాన్ రాయల్స్, పుల్లయ్య నాయుడు నీరు కట్టు దినేష్ ట్రోఫీ దాత పుల్లయ్య బాల్స్ దాత విన్ని జోషిత పెద్దలు యువత, శాంతరాజు రాజశేఖర్ , కల బండి, అంకన్న , మోసి ఆటగాళ్లు, గ్రామస్థులు, యువత భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం నిర్వాహకులు రమేష్ ను శాలువల తో సన్మానించారు.

# చిన్నారి దీక్షిత్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**చాగలమర్రి: మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలం తోడేళ్లపల్లె గ్రామానికి చెందిన దీక్షిత అనే 4 సంవత్సరాల వయసు గల పాపను. మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామానికి చెందిన రహమతుల్లా అనే కిరాతకుడు మానసికంగా లైంగికంగా చిత్రహింసలు పెట్టి చంపేసి ముళ్ళపొదల్లో పడి వేయడం చాలా బాధాకరం అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు...

**చనిపోయిన దీక్షిత కు పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**



ఇలాంటి పని చేసిన వారిని ప్రభుత్వం ఉరిశిక్ష విధించాలని చిన్న పిల్లలపై అఘాయి త్యాలు చేసేవారిని ఎవరిని వదిలిపెట్టకూ డదని, జిల్లా కలెక్టర్ కలిసి ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా పోలీ సుల సహకారంతో స్వచ్ఛంద సంస్థ నిర్వా హకుల అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తా మని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు..

చనిపోయిన పాప కుటుంబం కు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందిస్తామని దీక్షిత పేరుపై సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఓపెన్ చేస్తానని ఫ్యామిలీకి ఏం అవసరం ఉన్నా కూడా దగ్గర ఉండి మేము చూసుకుంటాము అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు... ఆమె వెంట మండల పార్టీ కన్వీనర్ నరసింహారెడ్డి, రమణారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి సంజీవరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మోహన్, తదితరులు ఉన్నారు

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**ః- ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ ః** రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా ప్రతి శనివారం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. శనివారం జిల్లావ్యాప్తంగా వాహనాల తనిఖీలు చేపట్టి లైసెన్స్ లేని వారికి జరిమానాలు విధిస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు రహదా రి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమ వుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించినట్లు తెలిపారు. మైనర్లు వాహనాలు నడపకుండ తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బైక్‌లు నడిపేవారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్‌తో వాహనాలు వెళ్లకూడదని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి రోడ్డుపై వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని ఆయన హెచ్చరించారు.

# ఇంటింటికి రేషన్ పంపిణీ వ్యవస్థను కొనసాగించాలి



మాట్లాడుతున్న అనీల్ అమృతరాజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇంటింటికి రేషన్ పంపిణీ వ్యవస్థను కూటమి ప్రభుత్వం రద్దు చేయడం సమంజసం కాదని నంద్యాల జిల్లా వైసీపీ స్మోక్ పర్సన్, మాజీ కౌన్సిలర్ అనీల్ అమృతరాజ్ పేర్కొన్నారు. ఇంటింటికి రేషన్ పథకాన్ని కొనసాగించేలా పున ఃపరిశీలన చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను, మద్యం దుకాణాల్లో పని చేసే సిబ్బందిని తొలగించడం అన్యాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా క్రిస్టియన్ మైనార్టి సెల్ అధ్యక్షులు రవికుమార్, డా.మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యోగాను దినచర్యలో అలవాటుగా మార్చుకోవాలి

**ః- డ్వామా పిడి రమణయ్య**



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ ః** ప్రతిఒక్కరు యోగాను రినచర్యలో అలవాటు చేసుకోవాలని డ్వామా పిడి, మండల స్పెషల్ ఆఫీసర్ రమణయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ విద్యాసాగర్, ఎంపిడిఓ శ్రీనివాసులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సోమవారం రాక్‌గార్డెన్‌లో నిర్వహించే యోగాంధ్ర-2025పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యాంత్రిక యుగంలో యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. భారత్‌లలో సాంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ యోగా పట్ల నేడు ప్రపంచం ఆసక్తి చూపుతుందని, యోగాసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటారన్నారు. 26న సోమవారం రాక్ గార్డెన్‌లో జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మద్యపానం వలన కలిగే ఆరోగ్య సమస్యలు పై అవగాహన సదస్సు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** మద్య పానం వలన కలిగే ఆరోగ్య సమస్యలు పై ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ హాస్పిట ల్‌లో జిల్లా కలెక్టర్ రాజకుమారి, ప్రో హిబిషన్ మరియు ఎక్సైజ్ జిల్లా అధికా రి రవికుమార్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. కేర్ కార్యక్రమం లో బాగంగామద్యపానంవలన కలిగే ఆరోగ్య సమస్యలు గురించి స్టాఫ్ నర్సులు, పారా మెడికల్ స్టాఫ్ మరియు డాక్టర్ ల కుఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ మల్లేశ్వరి , ఎక్సైజ్ సి ఐ కృష్ణమూర్తి మరియుప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మానసికవిభాగదీపతిడాక్టర్ఏక్రముల్లా ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు.

# యర్రగుంట్లకు విద్యుత్ లైన్‌మెన్ లేడు – ఇబ్బందుల్లో ప్రజలు



**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని యర్రగుంట్ల గ్రామంలో గత వారం రోజుల నుంచి విద్యుత్ లైన్‌మెన్ లేక విద్యుత్ సరఫరా సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో సుమారు 7 వేల మంది జనాభా, 3 రైస్ మిల్లులు, 2 పెట్రోల్ బంకులు, ఎన్నో వ్యాపార సముదాయాలు ఉన్నాయి. ఈ వ్యాపార సముదాయాలకు, గృహాలకు విద్యుత్ అంతరాయం వల్ల ప్రజలు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని గంటల పాటు విద్యుత్ సరఫరా లేక ప్రభుత్వ కార్యాలయాలకు నష్టం వాటిల్లుతోంది. విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో లేక ప్రజలు సతమతమవుతున్నారు. అసలే వేసవి కాలంలో అకాల వర్షాలు కురువడంతో వీధులన్నీ అపరిశుభ్రంగా ఉండి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి యర్రగుంట్ల గ్రామానికి ఒక విద్యుత్ లైన్‌మెన్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రామీణ విద్యార్థి.. ఫలితాల్లో అంతర్జాతీయ స్థాయి



సందీప్ కుమార్

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని నల్లమల అడవి సమీపంలోని మారుమూల గ్రామమైన మహాదేవాపురంలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న వెంకటస్వామి, రమాదేవి దంపతుల కుమారుడైన సందీప్ కుమార్ ఇడుపులపాయి ఐఐఐటి కళాశాలలో అంతర్జాతీయ మార్కులు సాధించి ప్రతిభను చాటుకున్నాడు. 1000 మార్కులకు 996 మార్కులు సాధించాడు. కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా ఉత్తమ మార్కులు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సందీప్ కుమార్‌ను పలువురు ప్రముఖులు అభినందించారు. ఐఐఐటి మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం కలిపి 1000 మార్కులకు గాను 996 మార్కులు సాధించాడు. రాజీవ్ గాంధీ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ ఆర్‌కె వ్యాలీ క్యాంపస్‌లో సందీప్ కుమార్ రెండు సంవత్సరాల కోర్స్ పూర్తి చేసుకుని స్వగ్రామానికి చేరుకోగా విడుదలైన ఫలితాల్లో ప్రభంజనం సృష్టించడంతో అభినందనలు వెల్లువెత్తాయి.

# వైకాపా యూత్ విభాగం అధ్యక్షుడిగా బోరెడ్డి రఘునాథ్‌రెడ్డి




బోరెడి రఘునాథ్‌రెడ్డి, జింకల అంజి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** వైయస్ ఆర్‌సిపి పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వర్యులు వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలనుసారం ప్యాపిలి మండల అనుబంధ విభాగాలకు సంబందించి అధ్యక్షుల జాబితా ను శనివారం పార్టీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్యాపిలి మండల వైయస్ఆర్‌సిపి యూత్ విభాగం అధ్యక్షుడిగా బోరెడ్డి రఘునాథ్‌రెడ్డిని నియమించారు. అదేవిధంగా ప్యాపిలి మండల వాలంటీర్ల విభాగం మండల అధ్యక్షుడిగా జింకల అంజిని నియమించారు. అలాగే మండల వైకాపా మహిళా విభాగం అధ్యక్షురాలిగా జి.శివకుమారి, రైతు విభాగం సంకిరెడ్డియాదవ్, బీసి సెల్ బి.వెంకటేశ్వర్లు, ఎస్సి సెల్ రమేష్, ఎస్‌టి సెల్ వెంకటేష్‌నాయక్, మైనార్టీ సెల్ బషీర్(జమాల్), క్రిస్టియన్ మైనార్టీ సెల్ సుందరం, స్టూడెంట్ వింగ్ విభాగం దినేష్(రమణ), పంచాయితీరాజ్ వింగ్ విభాగం భాస్కర్‌యాదవ్, ఆర్‌టిఐ వింగ్‌విభాగం ఇంద్రసేనారెడ్డి, వీవర్స్‌వింగ్ సోమశేఖర్, వాణిజ్య విభాగం బాల రంగయ్య, వైయస్ఆర్‌టియుసి ఎస్.జగదీశ్వరరెడ్డి, అంగన్‌వాడి వింగ్ విభాగం రమ మహేశ్వరమ్మ, కల్చరల్ వింగ్ విభాగం జయరామయ్య, సోషల్‌మీడియా విభాగం ప్రేమ్‌సాగర్‌రెడ్డి, దివ్యాంగుల వింగ్ విభాగం శివయ్య, పబ్లిసిటి వింగ్‌విభాగం కమతం పుల్లారెడ్డిలను ఆయా విభాగాలకు అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

# అల్ట్రా సౌండ్ స్కానింగ్‌కు రెఫర్ చేయరాదు

**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శాంతికళ**



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః**జిల్లాలోని ఆర్ఎంపిలు గర్భిణి స్త్రీలను అల్ట్రా సౌండ్ స్కానింగ్ కొరకు రెఫర్ చేయకూడదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శాంతికళ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శాంతికళ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో పిండం పెరుగుదల, జన్యుపరమైన వ్యాధులు, అంగ వైకల్యం తదితర వాటిని గుర్తించుట కొరకు అర్హత కలిగిన వైద్యులు మాత్రమే అల్ట్రా సౌండ్ స్కానింగ్ కొరకు రెఫర్ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపిలు గర్భిణీ స్త్రీలను అల్ట్రా సౌండ్ స్కానింగ్‌కు రెఫర్ చేయకూడదని చేస్తే వారిపై కఠిన చర్యలుంటాయని ఆమె హెచ్చరించారు.

# సంస్మరించుకునే వారి జాబితాను సవరించాలి

- గురజాడ, కందుకూరి, గిడుగు పేర్లు చేర్చాలి
- భావ ప్రకటన స్వేచ్ఛను, మతసామరస్యాన్ని కాపాడుకోవాలి
- తెలుగు మీడియాన్ని సమాంతరంగా కొనసాగించాలి
- సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి

**కర్నూలు కల్చరల్, మేజర్ న్యూస్ :** ఏపి ప్రభుత్వం ప్రకటించిన సంస్మరించుకునే వారి జాబితాను సవరించాలని, గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం, గిడుగు రామ్మూర్తి పేర్లను ఆ జాబితాలో చేర్చాలని సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి డిమాండ్ చేశారు. కర్నూలు టిజివి కళాక్షేత్రంలో శనివారం ఆయన విలేకరులతో ముఖాముఖిగా మాట్లాడారు. కవులు, కార్టూనిస్టులు, పాత్రికేయులు ఏమి రాసినా సహించలేని లక్షణం పెరిగిపోతోందని, ఇది ఆమోదించలేని పరిణామమని తెలిపారు. భావ ప్రకటన, విమర్శనాత్మక స్వేచ్ఛ మీద దాడి ఆందోళన కలిగిస్తోందన్నారు. కర్నూలులో కవి వెంకటేశ్వర్లు కవిత రాస్తూ పోలీసులు నిర్బంధించారని, ఎవరి పేరూ లేకున్నా దోపిడీ, అవినీతి అంటే మాదే అని ఎందుకు అనుకుంటున్నారని, సంకెళ్లు వేయాలని ఎందుకు అనుకుంటున్నారని సందేహం వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎవరి మీదైనా చట్టబద్ధంగా చర్యలు తీసుకోవచ్చని, విమర్శను తట్టుకోలేం కాబట్టి ఏదైనా చేస్తాం అంటే సహించబోమని చెప్పారు. భావ ప్రకటన, విమర్శనాత్మక స్వేచ్ఛలను, మత సామరస్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరమన్నారు. దేశం భిన్న మతాలు ఉన్న దేశమని, మధ్యప్రదేశ్ మంత్రి కల్నల్ సోఫియా ఖురేషీని ఉగ్రవాదుల సోదరి అని ఎలా అంటారని ప్రశ్నించారు. ఆయనపై ఏ చర్యలూ తీసుకోలేదని, ఆశోక యూనివర్సిటీకి చెందిన అలీఖాన్ మహమ్మద్ భారతదేశం గురించి ఉన్న మాట మాట్లాడినందుకు కేసు పెట్టారని తెలిపారు. రాష్ట్రంలో ఇంగ్లీష్ మీడియం ఎవరూ వద్దనడం లేదని, తెలుగు మీడియాన్ని కూడా సమాంతరంగా కొనసాగించాలని కోరారు. అమిత్ షా మానవ హక్కుల గురించి మాట్లాడటంతో అందరూ షాక్ అయ్యారని, ఏపిలో కొత్త న్యాయ చట్టాలను సంపూర్ణంగా అమలు చేస్తే బాగుంటుందని అమిత్ షా సమీక్ష చేశారని తెలిపారు. ఏ సినిమా విడుదల చేస్తున్నా రాజకీయ వివాదం చేస్తున్నారని, హరిహర వీరమల్లు సినిమాపై హోం శాఖ కార్యదర్శికి ఫిర్యాదు చేస్తామని చెబుతున్నారని, ప్రభుత్వ పరంగా మంత్రి ఆదేశాలు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటి పరిస్థితులకు తగినట్లు పుస్తకాలను సరి చేయాలన్నారు. విద్యాలయాలు, వైద్యాలయాలు, గ్రంథాలయాలకు సరైన ప్రాధాన్యత ఉండాలన్నారు. రంగ స్థలాన్ని, షార్ట్ ఫిలింలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఆడిటోరియాలను పెట్టాలని, బాలల రంగస్థలాలను కూడా ప్రోత్సహించాలని కోరారు. మానిటైజేషన్ కాకుండా మానవైజేషన్ కావాలన్నారు.

**హైకోర్టు బెంచి ఇప్పటికీ ఎందుకు పెట్టలేదు :** కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు అందరూ ఒప్పుకున్నారని, తరువాత బెంచి పెడతామని చెప్పారని తెలిపారు. ఇప్పటి వరకూ కర్నూలులో హైకోర్టు బెంచి ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. బనకచర్లకు నీళ్లు తేవాలంటే నిధులు కావాలి కదా అన్నారు. న్యాయ విశ్వవిద్యాలయం వేరే చోట పెట్టాలని నిర్ణయించారని, ఈ ప్రాంతం అన్నీ వదులుకోవడం మంచిది కాదన్నారు. సమతుల్యత కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బనకచర్ల ప్రయివేటు ప్రాజెక్టు అనడం ఏంటని, అన్నీ ప్రయివేటీకరణ చేసి ఇప్పుడు ప్రాజెక్టులను కూడా ప్రయివేటీకరణ చేస్తే ఏమవుతుందని ప్రశ్నించారు. ఈ అన్ని అంశాలపై సాహితీ స్రవంతి కృషి చేస్తుందన్నారు. వందేళ్ల క్రితమే కర్నూలులో ముద్రణ ఉందని అందరూ ఆశ్చర్యపోతున్నారన్నారు. ప్రయివేటీకరణ పేరుతో అన్నిటికీ చాప చుట్టేస్తున్న పరిస్థితుల్లో సాంస్కృతిక రంగం, రంగ స్థలం గురించి అధ్యయనం చేయాలన్నారు. ఏపిజిబి ప్రధాన కార్యాలయం అమరావతికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏముందని, కడపలోనే ఉంచాలని తెలిపారు. సాంస్కృతిక అవశేషాలను, చిహ్నాలను పెంచాలని, బెలుం గుహలు, కేతవరం గుహలపై దృష్టి పెట్టాలని కోరారు. రాజధాని పనులు వేగంగా సాగడం లేదని, ప్రభుత్వాలు మారినపుడల్లా మళ్లీ మొదటికి వస్తోందని గుర్తుచేశారు. ముఖాముఖిలో సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు, రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, జిల్లా గౌరవాధ్యక్షులు ఎంపి బసవరాజు పాల్గొన్నారు.

# దీక్షిత్ మరణం హృదయ విధారక సంఘటన : మాజీ ఎమ్మెల్యే గంగుల



**చాగలమర్రి: మేజర్ న్యూస్ :** కడప జిల్లా జమ్మలమడుగు మండలం కంబాల దిన్నె లో చిన్నారి దీక్షిత్ పై జరిగిన సంఘటన హృదయ విదారక సంఘటనని ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తోడేళ్లపల్లె గ్రామంలో చిన్నారి దీక్షిత్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళలకు చిన్నారులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం, హోం మంత్రి ప్రకటించడం జరిగింది. ఈ సంఘటన జరిగి 24 గంటలు అవుతున్న ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం ఈ ప్రభుత్వం మహిళల పట్ల చిన్నారుల పట్ల ఎంత ప్రేమ ఉంటుందో దీన్ని బట్టి అర్థం అవుతుంది అన్నారు. జరిగిన సంఘటన బాధాకరమని ఇలాంటి చర్యలు పునరావడం కాకుండా చేసిన వ్యక్తి ఎవరైనా చట్టాలక అతీతంగా శిక్షలు వేసి బహిరంగంగానే తీర్పు ఉండాలన్నారు. ఇతరులకు కూడా భయం ఉంటుందని ఆయన అన్నారు. చిన్నారి దీక్షిత్ మనం చాలా బాధాకరమని ఇలాంటివి పునరావతం కాకుండా పార్టీ తరపున అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం చిన్నారి దీక్షిత్ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించి తల్లిదండ్రులను పరామర్శించి అధైర్యదకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్,ఎంపిపి వీరభద్రుడు, తోడేళ్ళ పల్లె సర్పంచ్ గోవిందయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, చల్లా కిరణ్, వెంకటపతి ఆనంద్, రంగయ్య, గిరిరాజు తదితరులు ఉన్నారు

# విద్యతోనే ఉన్నత స్థాయి సాధ్యం- ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** విద్యతోనే ఉన్నత స్థాయి సాధ్యమని విద్యా అవకాశాలను మైనార్టీ ఉర్దూ విద్యార్థులు అందిపుచ్చుకోవాలని నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ ఫంక్షన్ హాలులో జోయా ఉర్దూ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన 150 మంది ఉర్దూ అభ్యర్థులకు డిఎస్సీ ఉర్దూ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధి కేంద్రం (సిఈడిఎం) తయారు చేసిన ఉర్దూ మెటీరియల్ అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం మంత్రి ఫరూక్ పై రాసిన కవితలు చదివి వినిపించారు. జోయా ఉర్దూ కోచింగ్ సెంటర్ కోఆర్డినేటర్ రెహమాన్, అబ్దుల్ అజీజ్‌లు మాట్లాడుతూ తమ కోచింగ్ సెంటర్ ఎల్లప్పుడు ఉర్దూ అభ్యర్థులకు తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భీమ్ శంకర్, తోట రామయ్య, ఇమామ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు అంజద్ బాషా సిద్దికి, ఏపీ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ఫౌండర్, ప్రెసిడెంట్ ఖాజా హుస్సేన్, అధ్యక్షులు షమీమ్ భాను, తదితరులు పాల్గొన్నారు.



మెటీరియల్స్ అందజేస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

# వైసీపీ మండల యూత్ ప్రెసిడెంట్‌గా షంషీర్ అలీ



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** వెలుగోడు మండల వైసీపీ యూత్ ప్రెసిడెంట్‌గా షంషీర్ అలీని పార్టీ నియమించింది. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి షంషీర్ అలీ కృతజ్ఞతలు తెలిపారు. పలువురు వైసీపీ నాయకులు షంషీర్ అలీని అభినందించారు.

# మాజీ డీఆర్‌డీఓ చైర్మెన్ సతీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం చేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య రక్షణ శాఖ గౌరవ సలహాదారులు, మాజీ డీఆర్‌డిఓ చైర్మన్ డాక్టర్ సతీష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నంద్యాల పట్టణంలోని సర్వజన ఆసుపత్రిలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో వెంకట్ మాట్లాడుతూ సతీష్‌రెడ్డి భారతదేశానికి ఎన్నో సేవలు అందజేస్తూ ఉత్తమ పదవులు అలంకరించడమే కాకుండా అనేక రకాలైన రక్షణ వ్యవస్థకు సంబంధించిన పరికరాలను రూపొందించడంలో ప్రధానపాత్ర పోషించడమే కాకుండా ప్రపంచంలోని భారత రక్షణ వ్యవస్థను మొదటి స్థానంలో నిలుపుటకు ప్రధానపాత్ర పోషించడం జరిగిందన్నారు. తమదైన శైలిని కనబరిచి భారత రక్షణ వ్యవస్థను పటిష్టం చేసి భారత ప్రభుత్వంచే మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ది ఇండియన్‌గా భారత ప్రభుత్వంచే అవార్డు పొందిన వ్యక్తి మన తెలుగు బిడ్డ కావడం మనం చేసుకున్న అదృష్టం అన్నారు. ఈకార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ వారు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమంలో మాకు అవకాశం కల్పించారన్నారు. ఈకార్యక్రమంలో విజయభాస్కర్, పుల్లయ్య, చిన్న రామపుల్లయ్య, వెంకటేశ్వర్లు, సుబ్రమణ్యం, లక్ష్మి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలను వెంటనే చెల్లించాలి



**పత్తికొండ, మేజర్‌న్యూస్ :** పెండింగ్‌లో ఉన్న 8వారాల వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దస్తగిరి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఈశ్వర్‌రెడ్డి సమవేశ భవనం నందు వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు రవిచంద్ర కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధి కూలీలకు దాదాపు 8వారాల నుండి వేతనాలు రాలేదని రోజు వారి పనికి వెళ్ళే తప్ప కుటుంబం గడవని పరిస్థితుల్లో ఉపాధి కూలీలు ఉంటున్నారని, వెంటనే పెండింగ్‌లో ఉన్న కూలీలలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం నూతన మండల కమిటీ అధ్యక్షులుగా బుజులు, కార్యదర్శిగా నరసన్న, సహకార కార్యదర్శిగా ఎమ్. ఈరన్న, చక్రప్ప, ఉపాధ్యక్షులుగా శికామణి, కమిటీ సభ్యులుగా తిరుపాలు, అక్బర్, రషీద్, హోసూర్ నెట్టికల్లు, చంద్ర, పుచ్చకాయల మడ పివిఎం జిల్లా కార్యదర్శి కాశన్న, ఆది నారాయణ, శ్రీనివాసులు, మండిగిరి దస్తగిరి, మాబు, చక్రాల చంద్ర, సుంకన్న, శీనులను ఎన్నుకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం వివిధ గ్రామాల సభ్యులు పాల్గొన్నారు.

# అమకతాడులో ఉపాధి కూలీ మృతి



**క్రిష్ణగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అమకతాడు గ్రామా నికి చెందిన ఉపాధి హామీ కూలీ మాను కింది అనసూయ(42) శుక్రవారం మృతిచెందింది. శుక్రవారం ఉదయమే ఉపాధి పనులు చేస్తుండగా అనసూయ అస్వస్థతకు గురైంది. వెంటనే కర్నూలు జనరల్ ఆసుపత్రికి తరలించగా ఆమె చికిత్స పొందుతూ రాత్రి మృతిచెందిందని బంధువర్గం తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సహాయ, సహకారాలు అందిస్తామని ఈసీ మధు పేర్కొన్నారు.

# మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దండి



కలెక్టర్ చాంబర్‌లో అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో మలవిసర్జన రహిత గ్రామాలు, పారిశుధ్యంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిపిఓ శివారెడ్డి, డిపిఆర్సీ కో ఆర్డినేటర్ మంజులవాణి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఓడిఎఫ్ ప్లస్ కింద చేపట్టి పెండింగ్‌లో ఉన్న 62 గ్రామాలను మలవిసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై సర్వే చేయించి వాటి వినియోగానికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ట్యాంకుల శుభ్రత, క్లోరినేట్ చేసిన తాగునీటి సరఫరా, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పై సమీక్షించి ఎప్పటికప్పుడు పిఆర్ వన్ యాప్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతినెల మూడో శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు.

# కొర్ర, శనగ పంట సాగు పై ఎస్సీ రైతులకు శిక్షణ

**– విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు ఉచితంగా అందజేత**

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ కళాశాలలో దొర్నిపాడు మండలంలోని పలు గ్రామాల షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతులకు కొర్ర, శనగ పంటలపై ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. శనివారం వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ డా.వి. జయలక్ష్మి ముఖ్య అతిథిగా ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొని రైతులు శనగ పంట సాగులో మెలకువలపై, అధిక దిగుబడిపై సూచనలు ఇచ్చారు. ప్రొఫెసర్లు డా.సుబ్బరామి రెడ్డి, డా.ప్రభాకర్, డా.త్రివిక్రమ్ రెడ్డి, డా.గీతా శిరీషలు పాల్గొని రైతులకు ఆధునిక వ్యవసాయంపై శిక్షణ ఇచ్చి పలు సూచనలు చేశారు. సేంద్రీయ వ్యవసాయంపై ఆసక్తి చూపాలని ఇష్టానుసారంగా మందులు వాడటం వల్ల భూసారం తగ్గిపోతుందని అన్నారు. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల నుంచి శనగలో నూతన వంగడాలైన ఎన్‌బిఈజి 857, ఎన్‌బిఈజి 452 రకాలు విడుదల చేయడం జరిగిందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పరిశోధనలు చేసి నూతన వంగడాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. తెగుళ్లను తట్టుకునే ఈ రకాలకు ఉందని రైతులు ఈ పంటను వేసేందుకు ఆసక్తి చూపాలని అన్నారు. ఉప ప్రణాళిక పథకం కింద రైతులకు కొర్ర, శగన విత్తనాలు, గడ్డి మందు, సస్యరక్షణ మందులు 200 మందికి ఉచితంగా అందజేశారు. అలాగే మందును పిచికారిని చేసేందుకు స్ప్రే మిషన్, టార్పాలిన్ పట్ట అందజేశారు.




మాట్లాడుతున్న అసోసియేట్ డీన్ డా.వి. జయలక్ష్మి



దాదాపు రూ.16 లక్షలు విలువైన వ్యవసాయ పనిముట్లను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దొర్నిపాడు, చాకరాజువేముల, గుండుపాపల, డబ్ల్యూ.గోవిందిన్నె, డబ్ల్యూ.కొత్తపల్లి, రామచంద్రాపురం, క్రిష్టిపాడు గ్రామాల రైతులు పాల్గొని శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో డాట్ సెంటర్ కోఆర్డినేటర్ సుజాతమ్మ, దొర్నిపాడు మండల వ్యవసాయ అధికారి ప్రమలీ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనాన్ని దోచేసిన ఆర్థిక నేరగాడు జగన్

**:- కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజాధనాన్ని దోచేసిన ఆర్థిక నేరగాడుర మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంక టేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా తెదేపా కా ర్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటికే 44వేల కోట్ల ప్రజాధనాన్ని దోచేసి న నేరంలో ఈడి అటాచ్ చేయగా జైలుకు వెళ్లి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన కళ్ల బొల్లి మాటలను ప్రజలు నమ్మి ఓటు వేసి గెలిపించగా జగన్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి వ్యవస్థలను నిర్వీర్యం చేశాడ న్నారు. ఇలాంటి వారికి ఓటు వేశామా అని ప్రజలు ఆవేదన చెందారన్నారు. దీంతో 2024ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. గతంలో 16నెలల జైలు జీవితం గడిపిన జగన్ ఇసుక, లిక్కర్ మాఫియాలతో కోట్ల రూపాయలు దోచేసినందుకు రానున్న 16సం॥ల కాలంలో జగన్‌రెడ్డి తిరిగి జైలుకు పరిమితమై చిప్పకూడు తినడం ఖాయమన్నారు.

# విద్య వల్లనే విలువ – డిఈఓ జనార్ధన్‌రెడ్డి




విద్యార్థిని సత్కరిస్తున్న డిఈఓ జనార్ధన్ రెడ్డి, తదితరులు

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** విద్య ద్వారానే మనిషికి విలువ, గౌరవం లభిస్తుందని నంద్యాల డిఈఓ జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎస్పీజి హైస్కూల్ మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డా.బిఆర్ అంబేద్కర్ ప్రతిభా పురస్కార కార్యక్రమానికి డిఈఓ ముఖ్య అతిధిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా పదవ తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన 30 మంది విద్యార్థులను అభినందించి సత్కరించారు. డిఈఓ మాట్లాడుతూ డబ్బు వల్ల కొంత మర్యాద రావచ్చునని విద్య వల్ల కులమతాలకు అతీతంగా మర్యాద లభిస్తుందని అన్నారు. సంఘాలు పేద విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా చక్కటి విద్యను అభ్యసించి కుటుంబానికి, సమాజానికి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు చింతామణి, రిటైర్డ్ ఐఆర్‌ఎస్ ఆఫీసర్ లక్కా భూషణం, ఎస్పీజి హైస్కూల్ హెచ్‌ఎం జీవలత, జిల్లా అధ్యక్షులు సుబ్బన్న, ప్రధాన కార్యదర్శి రవికుమార్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి ఓబులయ్యకు ఎన్‌టిఆర్ పురస్కారం



**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నటరత్న ఎన్‌టిఆర్ జాతీయ స్థాయి నాటిక పోటీల సందర్భంగా కళారత్న పత్తి ఓబులయ్యకు ఎన్‌టిఆర్ పురస్కారం అందచేస్తున్నట్లు కన్వినర్ నడింపల్లి నరసింహరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నేడు ఆదివారం సాయంత్రం 5గంటలకు పలనాడు జిల్లా సాతులూరులో జరుగుతున్న పోటీల సందర్భంగా ఈ అవార్డును ప్రధానం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపి లావు శ్రీ కృష్ణదేవరాయలు, నరసరావు పేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబులు హాజరవుతారని తెలిపారు.

# హైకోర్టు జడ్జిని కలిసిన కలెక్టర్



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో హైకోర్టు జడ్జి జస్టిస్ కె. శ్రీనివాసరెడ్డిని శనివారం జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.

# మహానంది క్షేత్రంలో బసవన్నకు అభిషేకాలు



బసవన్నకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో గర్భాలయం ముందు వెలసిన బసవన్న (నందీశ్వరుడు)కు మహాప్రదోషం కాల పూజలను వేద పండితుల వేద మంత్రాలతో నిర్వహించారు. శనివారం వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతు శర్మ, శాంతారామ్ భట్‌ల వేద మంత్రాలతో ఆలయ ప్రోటోకాల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బా రెడ్డి, భక్తులచే విశేష పూజలను నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం పూజలను నిర్వహించి బసవన్నకు వైశాఖ బహుళ త్రయోదశి మహాప్రదోషం కాలంలో పంచామృతాభిషేకాలను నిర్వహించారు. ప్రత్యేక హారతులు ఇచ్చి అలంకారాలు చేశారు. భక్తులకు దర్శనం కల్పించారు.

# మండల వైకాపా సోషల్ మీడియా అధ్యక్షుడిగా తోపిరెడ్డి కృష్ణారెడ్డి




మాజీ మంత్రి బుగ్గనతో సోషల్‌మీడియా మండల అధ్యక్షులు తోపిరెడ్డి కృష్ణారెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్:** వైయస్‌ఆర్‌సిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం డోన్ మండల అనుబంధ విభాగాల అధ్యక్షులను పార్టీ అధిష్టానం ఎన్నుకుంది. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఉడుములపాడు గ్రామానికి చెందిన తోపిరెడ్డి కృష్ణారెడ్డిని డోన్ మండల వైయస్‌ఆర్‌సిపి సోషల్ మీడియా అనుబంధ విభాగం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను ఎన్నుకున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఏపి మీట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఎం.శ్రీరాములు, డోన్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఎంపిపి) రేగటి రాజశేఖర్‌రెడ్డి, డోన్ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ టి.రామచంద్రుడు, డోన్ మండల వైకాపా అధ్యక్షులు సోమేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వైయస్‌ఆర్‌సిపిని ప్రజలలో మరింత బలోపేతం చేసి, రాబోయే 2029 ఎన్నికలలో డోన్ మండలంలో పార్టీ గెలుపుకు తనవంతుగ సోషల్‌మీడియా ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

# తప్పిపోయిన పిల్లల సంరక్షణ కోసం పాటు పడుదాం- జూనియర్ సివిల్ జడ్జి



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** ఇళ్లలో నిరాధరణకు గురై తప్పిపోయి దిక్కు లేకుండా బ్రతుకుతున్న పిల్లల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని పత్తికొండ జూనియర్‌సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జోష్ణాదేవి పేర్కొన్నారు. శనివారం కర్నూలు జిల్లా పత్తికొండ జెసిజె కోర్టులో అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం సందర్భంగా పోలీసులు, అంగన్‌వాడి, స్వచ్ఛంద సంస్థల వారితో జడ్జి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ, తప్పిపోయిన పిల్లల సంరక్షణ కోసం ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారు... వారిని అన్వేషించడంలో ఎంతవరకు సఫలమవుతున్నారని, పోలీస్‌స్టేషన్లో తప్పిపోయిన కేసులు నమోదు చేసి, తప్పిపోయిన బాలలను ఎక్కడ గుర్తించారనే విషయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాలల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఇలాంటి విషయాలపై ప్రజల్లో అవగాహన కలిగించే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ జయన్న, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సుమిత్ర, త్రీవేణిబాయి, ప్యానల్ న్యాయవాది సురజ్ నభీ, న్యాయవాదులు రవి, ప్రకాష్, నరసింహా ఆచారి, రంగస్వామి, యువ స్పందన స్వచ్ఛంద సంస్థ సభ్యులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.